హదీసు 18 الحديث

## అల్లాహ్ భీతి, ప్రజల పట్ల
# నైతిక ప్రవర్తన

عَنْ أَبِي ذَرٍّ جُنْدَبِ بْنِ جُنَادَةَ، وَأَبِي عَبْدِ الرَّحْمَنِ مُعَاذِ بْنِ جَبَلٍ (رَضِيَ اللهُ عَنْهُمَا) أَنَّ رَسُولَ اللَّهِ (ﷺ) قَالَ: "اتَّقِ اللَّهَ حَيْثُمَا كُنْت، وَأَتْبِعْ السَّيِّئَةَ الْحَسَنَةَ تَمْحُهَا، وَخَالِقِ النَّاسَ بِخُلُقٍ حَسَنٍ".

أخرجه أحمد رقم: ٥/٢٢٨، رَوَاهُ التِّرْمِذِيُّ [رقم:١٩٨٧] وَقَالَ: حَدِيثٌ حَسَنٌ، وَفِي بَعْضِ النُّسَخِ: حَسَنٌ صَحِيحٌ.

## పదాల విశ్లేషణ

**حَيْثُمَا كُنْتَ** **'హైసు మా కుంత' :**
నీవు ఎక్కడ వున్న సరే.

**اِتَّبَعَ** **'ఇత్తబఅ':**
(క్రియ) : అనుసరించాడు.

**اَلسَّيِّئَةُ** **'అస్సయ్యిఅతు':**
(ఏక) : (బహు) 'అస్సయ్యిఆతు'
తప్పు, పొరపాటు, చెడు.

**اَلْحَسَنَةُ** **'అల్ హసనతు':**
(ఏక) : (బహు) 'అల్ హసనాతు'
అల్లాహ్ సామీప్యము వైపునకు చేరవేసే ప్రతీది. /ప్రతి పేరు.

**مَحَى** **'మహా':**
(క్రియ) : చెరిపివేశాడు. తుడిచివేశాడు. దూరముచేసాడు.

**تَمْحُوْ** **'తమ్‌హు':**
(క్రియ): చెరిపివేస్తుంది.

**خَالِق** **'ఖాలిఖ్' :**
మంచి నైతికతతో మెలుగు.

**بِخُلُقٍ حَسَنٍ**
**'బి ఖులుఖిన్ హసనిన్' :**
మంచి నైతికతలతో, మంచి అల్వాటులతో.

## అనువాదం

హ(జ్రత్ అబూజర్ జుందుబ్ బిన్ జునాదా (رضي الله عنه) మరియు అబూ అబ్దు ర్రహ్మాన్ ముఆజ్ బిన్ జబల్ (رضي الله عنه) ల కథనం: దైవ ప్రవక్త (ﷺ) ఉపదేశించారు: "నీవు ఎక్కడ వున్నా అల్లాహ్‌కు భయపడుతూ ఉండు. పాపకార్యం (జరిగిపోతే) తరువాత వెంటనే పుణ్యకార్యం చెయ్యి. (ఎందుకుంటే పుణ్యం) పాపాన్ని తుడిచి పెట్టేస్తుంది. ఇంకా ప్రజల పట్ల మంచిగా మెలుగుతూ ఉండు".

---

**పుస్తక సూచనలు**

**ముస్నదె అహ్మద్- భా :5/228, తిర్మిజి- 1987.**
తెలుగు రియాజుస్సాలిహీన్ - 1, పేజి 117, హ61.
(తిర్మిజి, సత్కారాలు , సత్సంబంధాల అధ్యాయాలలోనూ, ముస్నదె అహ్మద్‌లోనూ వుంది).

## హదీసు ప్రయోజనాలు

1. అల్లాహ్ యొక్క **'తఖ్వా'** (భయభీతి) ఏ ప్రదేశములో వున్ననూ **'వాజిబ్'** తప్పని సరి. దీనికి ఆధారం: **" నీవు ఎక్కడ వున్నా అల్లాహ్‌కు భయపడుతూ ఉండు".**
2. ప్రవక్త (ﷺ) వారు తన జాతివారికి ఉన్నత స్థాయి హితవు చేసారు.
3. దాసుల మధ్య హక్కులు నిర్వర్తించడంలో **'షరీఅత్'**ను శ్రద్ధగా అవలంభించడం. దీనికి ఆధారం: **" ఇంకా ప్రజల పట్ల మంచిగా మెలుగుతూ ఉండు".**
4. మంచి అలవాట్ల పట్ల ప్రోత్సాహించబడింది.
5. నైతిక గుణాల్లో మనిషి సాధించుకునేవి, దీనికి ఆధారం: **" ఇంకా ప్రజల పట్ల మంచిగా మెలుగుతూ ఉండు".**
6. పాప కార్యము జరిగిన వెంటనే పుణ్యకార్యము చేయాలని ప్రోత్సాహించబడింది.
7. పుణ్యాలు పాపాలను చెరిపి వేస్తాయి.
8. జ్ఞానము యొక్క విలువ. భయభీతి అనేది కేవలం జ్ఞానముతోనే కల్గుతుంది.
9. ఇస్లాం ధర్మం మానవుని యొక్క సమస్త కోణాలను ఆవరించి వుంది.
10. ఎవరైతే అల్లాహ్ హక్కులు మరియు దాసుల హక్కులు రెండింటిని పాటిస్తాడో అతడు అన్నివిధాలుగా సాఫల్యం పొందుతాడు. ఎందుకంటే అతను అల్లాహ్ హక్కులను, దాసుల హక్కులను నిర్వర్తించాడు.

# హదీసు ఉల్లేఖులు

## హజ్రత్ అబూజర్ జుందుబ్ బిన్ జునాదా (రజి) :

జుందుబ్ బిన్ జునాదా బిన్ సుఫ్యాన్ బిన్ ఉబైద్. వీరి 'కున్నియ్యత్' 'అబూజర్ ఘిఫారి'. ఈ 'కున్నియత్' తోనే ప్రముఖులైయ్యారు. 'కనానహ్ బిన్ ఖుజైమహ్' యొక్క తెగ 'బను ఘిఫార్'తో సంబంధము కల్గియున్నారు. సహాబి, ఇస్లాం స్వీకరించిన పూర్వపు వ్యక్తుల్లోని వారు. సత్యములో ఆయన్ని ఉపమానంగా చెప్పుకునే వారు. వీరి వాక్కు ప్రకారం ఇస్లాం స్వీకరించినవారిలో ఐదోవ వారు. ప్రవక్త (స.అ)కి ఇస్లామియా పద్ధతిలో సలాము చేసిన తొలి వ్యక్తి. 'రబ్జహ్' ప్రదేశములో 32 వ హి.శ.లో మరణించారు. إنا لله وإنا إليه راجعون 281హదీసులు ఉల్లేఖించియున్నారు.

## అబూ అబ్దుర్రహ్మాన్ ముఆజ్ బిన్ జబల్ (రజి) :

ముఆజ్ బిన్ జబల్ బిన్ అమర్ బిన్ ఔస్ అల్ అన్సారి, అల్ ఖజ్రరి. 'కున్నియ్యత్' అబూ అబ్దుర్రహ్మాన్. 'హలాల్' మరియు 'హరామ్' జ్ఞానములో అందరికంటే ముందుండేవారు. ప్రవక్త ( ﷺ ) హదీసు: **"అఅ్లము ఉమ్మతి బిల్ హలాలి వల్ హరామి ముఆజ్ బిన్ జబల్"** నా జాతిలో హలాల్ మరియు హరామ్ పట్ల ముఆజ్ బిన్ జబల్ కంటే ఎక్కువ తెలిసిన వారు ఎవరూ లేరు). వీరు చాలా అందమైన పొట్టి యువకుడు. 'బైతె ఉఖ్బ' మరియు 'బదర్' యుద్ధములో పాల్గొన్నారు. ప్రవక్త (స.అ) వీరికి 'యమన్', హజ్రత్ ఉమర్ (రజి) 'అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ తరువాత 'షామ్' యొక్క గవర్నరుగా నియమించారు. గొప్ప గౌరవప్రదమైన, హృదయ జ్ఞా నము గల పెద్ద సహాబల్లో లెఖ్ఖించబడుతారు. 17 వ హి.శ.లో 'తల్వాన్ అమ్వాస్'(కాలరా వైరస్ వ్యాది) లేదా మరో వాక్కు ప్రకారం 18 వ హి.శ.లో మరణించారు. ఇంకా యవ్వనపు దశలోనే ఉండి అసలు సృష్టికర్త అయిన అల్లాహ్ వద్దకు చేరుకున్నారు. హదీసు గ్రంథాల్లో వీరు ఉల్లేఖించన 157 హదీసులు వున్నాయి.

إنا لله وإنا إليه راجعون

(రి.సా. ఉర్దు-1,పేజి:113)